# హరీశ్‌రావును విమర్శిస్తే సహించం

**బీఆర్‌ఎస్ తొగుట మండలాధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట, సెప్టెంబర్ 22 : 50-60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్, టీడీపీల పాలనలో సిద్దిపేట జిల్లాకు ఒక్క ఎకరాకైనా నీళ్లు ఇవ్వలేదని, నీళ్లిచ్చిన బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం సిగ్గుచేటని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి విమర్శించారు. తొగుటలో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ హయాంలో నిర్మించిన మల్లన్నసాగర్‌లో 21 టీఎంసీల నీళ్లు చేరుకున్న సందర్భంలో శుభమా అని గోదావరి జలాలకు పూజలు చేయడానికి మాజీ మంత్రివర్యులు హరీశ్‌రావు వస్తే అడ్డుకోవడానికి ప్రయత్నించడమే కాక విమర్శించడం సిగ్గు చేటన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దొమల కొమురయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల మాటలు దయ్యాలు, వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. మాజీ మండలాధ్యక్షుడు మాల్లారెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, నాయకులు రమేశ్, శరత్, మండల యూత్ అధ్యక్షుడు మాదాసు అరుణ్ కుమార్, నరసింహులు, నరేందర్ గౌడ్, పరమేశ్వర్‌రెడ్డి, కిరణ్‌కూమార్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, స్వామిగౌడ్, మహేశ్, అబీద్ హుస్సేన్, వెంకటేశం, రాములు నరేశ్, సూతారి రాంబాబు పాల్గొన్నారు.

**లింగయ్య కుటుంబానికి అండగా ఉంటాం..**

వెంకట్రావుపేట వాటర్ మెన్‌గా, పాఠశాలలో వంట మనిషిగా పనిచేసిన వడ్డే (నల్లాల) లింగయ్య మృతి తీరని లోటని ఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. లింగయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాయకులు సూతారి రాములుతో కలిసి కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో నాయకులు డబ్బికారి పెంటోజీ, పిట్ల వెంకటయ్య, బండారు స్వామిగౌడ్, బాలేశ్, కల్లెపు నరేశ్, సూతారి రాంబాబు,ఆంజనేయులు, రాము తదితరులు ఉన్నారు.

# పారిశుధ్య కార్మికులకు ఆటల పోటీలు

సిద్దిపేట,సెప్టెంబర్ 22 : పట్టణాన్ని నిత్యం శుభ్రంగా ఉంచుతూ కష్టపడే శ్రమజీవులు పారిశుధ్యకార్మికులు అని కౌన్సిలర్ బర్ల మల్లికార్జున్ అన్నారు. స్వచ్ఛతా హీసేవాలో స్వచ్ఛత ఆట పాట అనే కార్యక్రమంలో భాగంగా 16వ, వార్డు కౌన్సిలర్ బర్ల మల్లికార్జున్ తండ్రి బర్ల రాములు జ్ఞాపకార్థం పారిశుధ్య కార్మికులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జవాన్లు డ్రైవర్ల మధ్య క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఇందులో డ్రైవర్స్ జట్టు విజయం సాధించింది. అనంతరం ఎర్ర చెరువు కట్టపై వంద మంది కార్మికులతో పిచ్చి మొక్కలు, చెరువులో గుర్రపు డెక్కా తొలగింపు పనులు చేపట్టారు.



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ మల్లికార్జున్

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం




అహ్మదీపూర్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గజ్వేల్, సెప్టెంబర్ 22 : పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనాన్ని మండల పరిధిలోని అహ్మదీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001-02 విద్యార్థుల సంవత్సరం విద్యార్థులు నిర్వహించారు. 23 ఏండ్ల తర్వాత కలుసుకొని ఆనాటి జ్ఞాపకాలను గు ర్తుచేసుకున్నారు. అనంతరం పూర్వ ఉపాధ్యాయులు యాదగిరి, బషిరోద్దీన్, విఘ్నేశ్వర్‌రెడ్డి, పరమేశ, వెంకట్‌రెడ్డి, కనకయ్య, శంకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిలను సన్మానించారు.

**రాయపోల్‌లో..**

రాయపోల్, సెప్టెంబర్ 22 : రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1977,78,79 బ్యాచ్‌ల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 46 ఏండ్ల తర్వాత కూడా తమను ఇక్కడికి ఆహ్వానించి విద్యార్థులందరూ ఘనంగా సత్కరించడం తమకు ఎంతో సంతోషంగా ఉందని అప్పటి గురువులు మృత్యుంజయ శర్మ, కొండాల్‌రెడ్డి, లింగారెడ్డి, వైకుంఠం, మల్లారెడ్డి పూర్వ విద్యార్థులను అభినందించారు. రాయపోల్ ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు నాగరాజు, పూర్వ విద్యార్థులు మామిడి బాల్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, సిద్ది రాంరెడ్డి, రాజేశం, అంజయ్య, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



రాయపోల్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు, గురువులు

# విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు చెల్లించాలి

గజ్వేల్, సెప్టెంబర్ 22 : ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండస్వామి డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని ఎస్టీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మూడు నెలలుగా కాస్మోటిక్ చార్జీలు రాలేదని ట్రంక్ పెట్టెలు ఇవ్వలేదని, దుప్పట్లు లేవని, దోమ తెరలు చిరిగిపోయాయని, కిటికీలు ఇరిగిపోయాయన్నారు. వర్షాలు కురిస్తే భవనం పెచ్చులూడి ఎవరిపైన పడుతాయే తెలియన పరిస్థితి ఉందన్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కోరారు.

# చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

కొమురవెల్లి, సెప్టెంబర్ 22 : విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి.. వెంటనే విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఈ నెల 27న చేపట్టిన చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎల్‌మూర్తి అన్నారు. కొమురవెల్లి మండల కేంద్రంలో 2 రోజుల పాటు నిర్వహించిన ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర విద్యార్థిని విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ పూజ, రాష్ట్ర సహాయ కార్యదర్శి మమత, జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్, తాడూరి భరత్ కుమార్, సంతోశ్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎల్ మూర్తి

# 29న మంజీరా రచయితల సంఘం వార్షికోత్సవం

సిద్దిపేట టౌన్, సెప్టెంబర్ 22 : మంజీరా రచయితల సంఘం 38వ వార్షికోత్సవం ఈనెల 29న ఆదివారం సిద్దిపేట విపంచి ఆడిటోరియంలో జరుగుతుందని మంజీరా రచయితల సంఘం అధ్యక్షుడు రంగాచారి అన్నారు. వార్షికోత్సవ సభ కరపత్రాన్ని ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, రాజిరెడ్డి, తిరుపతిరెడ్డి, అంజయ్య, అశోక్, కిషన్, రాజశేఖర్‌రెడ్డి, వెంకట సత్యకుమార్, మధు, రాజు ఉన్నారు.

# మల్లన్న దర్శనం.. భక్తుల పరవశం

**15వేల మంది పైగా దర్శించుకున్న భక్తులు**

చేర్యాల, సెప్టెంబర్ 22 : రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒక్కటైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి క్షేత్రం భక్తుల నిండిపోవడంతో సందడి నెలకొంది. మల్లన్న స్వామి మమ్మేలు స్వామి అంటూ భక్తులు చేసిన నామస్మరణలతో శైవక్షేత్రం పులకరించింది. స్వామి వారి ఉత్సవాలు ము గిసినప్పటికీ పలుప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో మల్లన్న క్షేత్రానికి తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కొమురవెల్లి క్షేత్రానికి 15 వేల మంది భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయ ఈవో అలూరి బాలాజీశ తెలిపారు. శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో అత్యంత భక్తిశ్రద్ధలతో బోనం తయారు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు రాతి గీరలు వద్ద ప్రదక్షిణలు, కోడెల స్తంభం వద్ద కోడెలు కట్టి పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో మల్లన్న ఆలయ ఏఈవో బి.శ్రీ నివాస్, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, ఆలయ సిబ్బంది, అర్చకులు, ఒగ్గు పూజారులు పాల్గొన్నారు.



మల్లన్నను దర్శించుకున్న మాజీ మంత్రి మల్లారెడ్డి

# శ్రమదానంతో స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుకుందాం



ఎల్లమ్మచెరువు వద్ద యోగా, వాకర్స్, స్విమ్మర్స్‌తో ప్రతిజ్ఞ చేయిస్తున్న చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న

హుస్నాబాద్‌టౌన్, సెప్టెంబర్ 22: ప్రతి ఒక్కరూ వారంలో రెండు రోజుల పాటు శ్రమదానం నిర్వహించి పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుకుందామని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. స్వచ్ఛత హీసేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఎల్లమ్మచెరువు వద్ద ధర్మవీర్ యోగశిక్షణ సభ్యులు, వాకర్స్, స్విమ్మర్స్‌తో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. పట్టణ ప్రజలందరూ ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని, సింగిల్‌యూజ్‌ను మాత్రమే వాడాలని చైర్‌పర్సన్ అన్నారు. ఎల్లమ్మ చెరువు పరిసరాల్లో చెత్తవేయకుండా చూడాలని వాకర్స్‌కు సూచించారు. వైస్‌చైర్ పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్లు సదిలావణ్య, పెరుక భాగ్యారెడ్డి, వాల సుప్రజ, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ రవి కుమార్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు నీలం సంపత్, బొలిశెట్టి సుధాకర్, కొమురయ్య, ధర్మవీర్ యోగా శిక్షణ సభ్యులు ఉన్నారు.

# జిల్లా స్థాయి పోటీల్లో హుస్నాబాద్ విద్యార్థిని ప్రతిభ

హుస్నాబాద్, సెప్టెంబర్ 22 : చినజీయర్ స్వామి ఆధ్వర్యంలో వికాస తరంగిణి సంస్థతో పాటు ట్రస్మా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో హుస్నాబాద్‌లోని కేరళ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌కు చెందిన వైష్ణవి అత్యంత ప్రతిభను కనబర్చింది. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో వైష్ణవి జిల్లాలో రెండో స్థానాన్ని సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్ తెలిపారు. హైదరాబాద్‌లోని చినజీయర్ స్వామి ఆశ్రమంలో జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో ప్రతిభాపత్రంతో పాటు రూ.3వేల నగదు బహుమతి అందుకున్నదని తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ అల్లె శైలేందర్, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు హ ర్షం వ్యక్తం చేశారు.



ధ్రువీకరణ పత్రంతో ప్రిన్సిపాల్ రాజేందర్, విద్యార్థిని వైష్ణవి

# ఏఎస్సై జగదీశ్వర్ సేవలు అభినందనీయం

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్ 22 : మద్దూరు ఏఎస్సైగా సుమారు రెండున్నరేండ్ల పాటు జిల్లా జగదీశ్వర్ అందించిన సేవలు అభినందనీయమని మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో బదిలీపై వెళ్తున్న ఏఎస్సైని ఎస్సైతో పాటు కానిస్టేబుళ్లు, జర్నలిస్టులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. ఏఎస్సై విజయ్‌కుమార్, సీపీఎం మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, మాజీ సర్పంచ్ ఇమ్మడి ఆగంరెడ్డి, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



ఏఎస్సై జగదీశ్వర్‌ను శాలువాతో సన్మానిస్తున్న ఎస్సై షేక్ మహబూబ్

# నవోదయలో సోలార్ వాటర్ హీటర్‌కు ప్రతిపాదనలు

వర్గల్, సెప్టెంబర్ 22 : వర్గల్ నవోదయ విద్యాలయ సమితిలో సోలార్ వాటర్ హీటర్ ఏర్పాటు చేయనున్నారు. ఈనెల 12న నవోదయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన యూత్‌పార్లమెంట్ సమావేశానికి ఎంపీ రఘునందన్ రావు ముఖ్య అతిథిగా హాజరైన క్రమంలో సోలార్ వాటర్ హీటర్ ఆవశ్యకతను ఎంపీకి తెలుపగా, ఈ మేరకు ఆదివారం కలెక్టర్ మనుచౌదరితో మాట్లాడి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కోరారు. ఏర్పాటుకు రూ.12.25 లక్షలు ఖర్చు అవుతున్నట్లు ప్రిన్సిపాల్ రాజేందర్ తెలిపారు.

# మత్స్య సహకార సంఘాలు ఆర్థికంగా బలపడాలి

కొమురవెల్లి, సెప్టెంబర్ 22 : చెరువుల్లో చేపలను పెంచే విషయంలో అందుబాటులో ఉన్న అవకాశాలను ఉపయోగించుకొని మత్స్య సహకార సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రయత్నించాలని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్టల రవీందర్ అన్నారు. ఆదివారం కొండపాక మత్స్య సహకార సంఘాల కంపెనీ ఆధ్వర్యంలో చేపట్టిన చేపల పెంపకం కార్యక్రమంలో భాగంగా కొమురవెల్లి మల్లన్న చెరువులో చేప పిల్లలను వదిలిపెట్టారు. ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గీస భిక్షపతి, కొండపాక ఫిషరీస్ ప్రొడ్యూసర్ కంపెనీ సీఈవో నారదాసు, ఈశ్వర్, చైర్మన్ సార్ల కిష్టయ్య, ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షుడు గొల్లపల్లి కిష్టయ్య, సొసైటీ చైర్మన్ గొల్లపల్లి బాలయ్య, మేడికుంట శ్రీనివాస్, పాశం స్వామి, తదితరులు పాల్గొన్నారు.



చేపపిల్లలను వదిలిపెడుతున్న పిట్టల రవీందర్

# గుండెపోటుతో ఎంపీవో మృతి

అక్కన్నపేట, సెప్టెంబర్ 22: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో విధులు నిర్వర్తించే మండల పరిషత్ అధికారి కవి కుమార్ (ఎంపీవో) ఆదివారం ఉదయం హన్మకొండలోని తన నివాసంలో గుండెపోటుతో మృతి చెందాడు. ఈ సందర్భంగా ఎంపీవో కవి కుమార్ మృతి పట్ల మాజీ ఎంపీపీ మాలోతు లక్ష్మీబీలూనాయక్, జడ్పీటీసీ భూక్యా మంగ, ఎంపీడీవో భానోతు జయరాం, మండల పంచాయతీరాజ్ ఉద్యోగులు, మండల పరిషత్ సిబ్బంది, మాజీ ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు.



కవి కుమార్(ఫైల్)

# కడుపునొప్పి భరించలేక ఆత్మహత్య

కొమురవెల్లి, సెప్టెంబర్ 22 : కడుపునొప్పి భరించలేక వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని రాంసాగర్‌లో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. రాంసాగర్‌కు చెందిన తాడూరి మల్లేశం(52) వ్యవసాయ కూలీ. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆదివారం కడుపునొప్పి భరించలేక పురుగుల మందు తాగా డు. భార్య వజ్రమ్మ చేర్యాల దవాఖానకు తరలించింది. కాగా అక్కడి వైద్యుల సూచన మేరకు సిద్దిపేటకు తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొమురవెల్లి ఎస్సై రాజుగౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఎస్సీ, ఎస్టీలను విడదీయాలనే కేంద్రం కుట్ర

మిరుదొడ్డి, సెప్టెంబర్ 22 : ఎస్సీ, ఎస్టీలను కేంద్ర ప్రభుత్వం విడదీసి పబ్బం గడుపాలని కుట్రలు చేస్తున్నదని మాల మహానాడు రాష్ట్ర పోలిట్ బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మండల యాదగిరి అన్నారు. ఆదివారం మిరుదొడ్డిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 24న మాల మహానాడు సమావేశం హైదరాబాద్‌లోని బోరబండలో నిర్వహించనున్నామని, కార్యక్రమానికి జిల్లాల్లోని మాలలు అధిక సంఖ్యతో తరలి రావాలని వారు పిలుపున్చిరు. సమావేశంలో మాల మహానాడు నాయకులు రాజేశం, మల్లయ్య, సుదర్శన్, స్వామి, రమేశ్, కుమార్, రాములు పా ల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీరాములు

# ఉపాధ్యాయుల సర్దుబాటు జీవోపై ఆగ్రహం

చేర్యాల, సెప్టెంబర్ 22 : ఉపాధ్యాయుల సర్దుబాటు కోసం ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో లోపభూయిష్టంగా ఉందని దీంతో ప్రాథమిక పాఠశాలల మనుగడకు తీవ్ర విఘాతం కలుగుతుందని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే సదరు జీవోను రద్దు చేసి ఉపాధ్యాయులు, విద్యార్థులకు అనుకూలంగా తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేట్టుగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎఫ్ఎల్ఎన్ అమలవుతున్న ప్రస్తుత ప్రపంచంతో పోటీ పడాలంటే ఉన్నత పాఠశాల మాదిరిగానే ప్రతి తరగతికి ఒక టీచర్ కేటాయించాలన్నారు. లేని పక్షంలో ఒకటి నుంచి 10 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడి చొప్పున రేషియో ప్రకారం ఇవ్వాలని కోరారు. ఇటీవల ప్రకటించిన నూతన ఉపాధ్యాయ నియామక ప్రక్రియ ఫలితాలు ప్రకటించిన నేపథ్యంలో సత్వరమే నియామక ప్రక్రియ చేపట్టాలన్నారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కొండపాక (కుకునూరుపల్లి), సెప్టెంబర్ 22 : కుకునూరుపల్లి మండల కేంద్రంలో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుకునూరుపల్లి గ్రామపంచాయతీ సిబ్బంది ముస్త్యాలరాజు గ్రామంలో పారిశుధ్య పనులు చేస్తుండగా, కోల ఆంజనేయులు గార్డెన్ సమీపంలో రాజీవ్ రహదారి పక్కన గుర్తుతెలియని మృతదేహం కనిపించడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహన్ని గజ్వేల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మహిళకు 70 నుంచి 80 ఏండ్ల వయస్సు ఉంటుందని పోలీసులు తెలిపారు.

# పొట్టి శ్రీరాములు పేరు మార్పు ఉపసంహరించుకోవాలి

గజ్వేల్, సెప్టెంబర్ 22 : తెలుగు విశ్వవిద్యాలయానికి ప్రస్తుతం ఉన్నపొట్టి శ్రీరాములు పేరు మార్పును కాంగ్రెస్ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని గజ్వేల్ కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు సిద్ది భిక్షపతి, జిల్లా ఆర్యవైశ్య సంఘం మహాసభ యువజన విభాగం అధ్యక్షుడు రావికంటి చంద్రశేఖర్ కోరారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును విశ్వవిద్యాలయానికి మర్చొద్దని, తెలుగు రాష్ట్రాలు, దేశం మెచ్చిన ఆయన పేరును విశ్వవిద్యాలయానికి కొనసాగించాలన్నారు. సమావేశంలో ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాస్, హరినాథ్, ఉప్పల శ్రీనివాస్, రాములు, మర్యాల శ్రీనివాస్, వైకుంఠం, శ్రీహరి, రాము, ప్రసాద్ ఉన్నారు.

# డాక్టరేట్ గ్రహీతలకు సన్మానం

గజ్వేల్,సెప్టెంబర్ 22 : గజ్వేల్ పట్టణానికి చెందిన గంగాల నరేశ్ కంప్యూటర్ సైన్స్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నందు డాక్టరేట్ సాధించడంతో గజ్వేల్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. సేవ రంగంలో విశిష్ట సేవలందించి గౌరవ డాక్టరేట్ పొందించిన కానిస్టేబుల్ చిందం సుభాష్‌ను సన్మానించారు. సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు డాక్టర్ ఆకుల నరేశ్ బాబు, కౌన్సిలర్ అల్వాల బాలేశ్, అధ్యక్షుడు చందా నర్సిహులు, స్వామి, గంగిశెట్టి నర్సింహులు, రవీందర్, రాజు, గోపాల్, శ్రీధర్, మామిడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**సన్మానాలు బాధ్యతలు పెంచుతాయి..**

సిద్దిపేట కమాన్, సెప్టెంబర్ 22 : ది బెస్ట్ ఎడ్యుకేటర్ కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ అవార్డును ఇటీవల హైదరాబాద్‌లో అందుకున్న డీఎస్ఎం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మిద్దెల యాదగిరిని, సెక్రటేరియట్ పీఆర్వో సాతర్ల మహేశ్ సిద్దిపేటలో సన్మానించారు. అవార్డులు మరింత బాధ్యత పెంచుతాయన్నారు.

# మైనార్టీ గురుకుల సందర్శన

గజ్వేల్, సెప్టెంబర్ 22 : పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలను ఆదివారం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి ఆదివారం సందర్శించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నాయకులు భాస్కర్, కేశిరెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




భోజనాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

# వరద బాధితులను ఆదుకుంటాం

కోహెడ, సెప్టెంబర్ 22 : ప్రకృతి వైపరీత్యాల మూలంగా ఏర్పడిన వరద బాధితులను లయన్స్ క్లబ్ ఇంటర్ నేషనల్ వారి సహాయ సహకారాలతో ఆదుకుంటామని కరీంనగర్ లయన్స్ క్లబ్ గవర్నర్ ఎన్. వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఈ నెల 2న కోహెడలో కురిసిన భారీ వర్షానికి నష్టపోయిన 80 మంది వరద బాధితులకు ఆదివారం కోహెడలో రూ. 2 లక్షల యాభై వేల విలువ చేసే బియ్యం, బ్లాంకెట్స్, ఇతర వంట సామగ్రిలను ఆయన బాధితులకు అందజేసి మాట్లాడారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు గంగం సంతోష్ రెడ్డి, దొమ్మాట జగన్‌రెడ్డి, డాక్టర్ ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ తిరుపతిరెడ్డి, పేర్యాల సుధాకర్‌రావు, కోహెడ ప్రసాద్‌రావు, బండ జగన్, సింగిరెడ్డి మల్లారెడ్డి, బద్దం రాజిరెడ్డి వెంకటరాంరెడ్డి, సుధాకర్‌రెడ్డి, దొమ్మాట జగన్‌రెడ్డి, పొన్నాల లక్ష్మణ్ ముంజ మల్లికార్జున్, కందారపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు చేయూతనందించాలి

సిద్దిపేట టౌన్,సెప్టంబర్ 22 : ఆపదలోఉన్న పేదలకు చేయూతనందిచాలని వాసవి క్లబ్ రీజియన్ మంకాల శ్రీనివాస్ సూచించారు. సిద్దిపేట ఆర్యవైశ్య భవన్‌లో ఆదివారం మంకాల వారి ప్రాంతీయ సదన్సు జరిగింది. ఈ సందర్భంగా మంకాల శ్రీనివాస్ మాట్లాడుతూ రీజియన్ పరిధిలో ఉత్తమ సేవలు చేసిన క్లబ్‌లకు అవార్డులను అందించామన్నా రు. రీజియన్ పరిధిలోని క్లబ్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.



అవార్డులను అందజేస్తున్న మంకాల శ్రీనివాస్



జెర్సీలను ఆవిష్కరిస్తున్న నాయకులు

# క్రికెట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం

చేర్యాల, సెప్టెంబర్ 22 : పట్టణంలో చేర్యాల మండల ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వాహకులు ప్రారంభించారు. ఆదివారం టోర్నమెంట్ ప్రారంభం సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, బీఆర్‌ఎస్ యువజన విభాగం చేర్యాల ప్రాంత ఇన్‌చార్జి శివగారి అంజయ్య, కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీశ్, బీఆర్‌ఎస్ నేత చేతి రెడ్డి సందీప్‌రెడ్డి తదితరులు హాజరై క్రికెట్ పోటీల్లో క్రీడాకారులు ధరించే జెర్సీలను ఆవిష్కరించారు. సీఎంపీఎల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎల్లన్నకు నివాళి



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్

తొగుట, సెప్టెంబర్ 22 : మాజీ వైస్ ఎంపీపీ పన్యాల ఎల్లారెడ్డి సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. ఆయన మృతిపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులతో కలిసి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో నాయకలు కంది రాంరెడ్డి, దోమల కొమురయ్య, వేల్పుల స్వామి, లక్ష్మారెడ్డి, అరుణ్ కూమార్, శ్రీనివాస్ తొగుట మాజీ సర్పంచ్ పబ్బతి శ్రీనివాస్‌రెడ్డి, మాల్లారెడ్డి ఉన్నారు.

# వంతెన నిర్మించాలని సీపీఎం నిరసన



కడవేర్గు లోలెవల్ కల్వర్టు వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

చేర్యాల, సెప్టెంబర్ 22 : మండలంలోని కడవేర్గు గ్రామ సమీపంలోని లోలెవల్ కల్వర్టు వద్ద వెంటనే వంతెన నిర్మించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం కల్వర్టు వద్ద నీటిలో నిల్చోని నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట్‌మావో మాట్లాడుతూ అధికార పార్టీ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి వెంటనే స్పందించి వంతెన నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, సత్త య్య, గర్నెపల్లి చంద్రం,బాలు, రమేశ్, ప్రకాశ్, రాజు, మహేశ్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శ

చేర్యాల, సెప్టెంబర్ 22 : పట్టణానికి చెందిన ఆగుళ్ల సోమయ్య ఇటీవల మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదివారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అండగా ఉంటానని హామీనిచ్చారు. అనంతరం మండలంలోని వీరన్నపేట గ్రామంలోని మిదునమ్మ చెరువును గోదావరి జలాలతో నింపాలని కోరుతూ గ్రామ నాయకులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

**కోహెడలో..**

కోహెడ, సెప్టెంబర్ 22 : కోహెడ మండల కేంద్రానికి చెందిన ఎలక్ట్రిషియన్ బండారి ప్రభాకర్, పెద్ద పోచయ్య, జనగాం పోశవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆదివారం కోహెడ ఫ్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగితెలుసుకున్నారు. నాయకు లు మంద రాజయ్య, తిప్పారపు నాగరాజు, బస్వరాజు చంద్రయ్య, ఆరె జగదీశ్, వేల్పు ల జాన్, బస్వారాజు రాజశేఖర్, తదితరులు ఉన్నారు.



కోహెడ : పరామర్శిస్తున్న దేవేందర్‌రావు

# మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌కు పరామర్శ

బెజ్జంకి, సెప్టెంబర్ 22 : మండల కేంద్రానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కరవేణి పోశయ్యకు చెందిన చేపల చెరువులో చేపలు మృత్యువాతపడగా, ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ పరామర్శించారు. ప్రభుత్వం ఆదుకోవాలని, చెరువులో విషప్రయోగం జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట నాయకులు రావుల మొండయ్య, పాపయ్య, రాజు, బాలేశ్ ఉన్నారు.